క్లుప్తంగా

భిక్షమయ్యకు నివాళి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని చింతలపాలెం గ్రామానికి చెందిన యల్లమల భిక్షమయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి గురువారం చింతలపాలెం వెళ్లి భిక్షమయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, రామకృష్ణ, వినయ్‌రెడ్డి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాములు మృతి బాధాకరం



నివాళులర్పిస్తున్న పల్లా నర్సింహ్మారెడ్డి

డిండి : మండల పరిధిలోని కుందుకూర్ గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు కుంభం రాములు మృతి బాధాకరమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్ అన్నారు. గురువారం సీపీఐ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా రాములు మృతదేహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, బుచ్చిరెడ్డి, మైనొద్దీన్, శ్రీను, బుచ్చయ్య, లింగయ్య, అంజల్‌రావు, సూరి, వెంకటయ్య పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా చండీశ్వర్

దేవరకొండ : భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా దేవరకొండ పట్టణానికి చెందిన చండీశ్వర్ నియమించారు. ఈ మేరకు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీను నియామకపత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబీసీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్‌గా గోపి



కొండమల్లేపల్లి : బీజేపీ జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్‌గా మండలానికి చెందిన నెల్లికంటి గోపి ప్రజాపతి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ, మండల పార్టీ అధ్యక్షుడు బొడిగె సాంబశివగౌడ్, భూతరాజు భరత్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థి గెలుపుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన చిరు వ్యాపారస్తుడు కొత్త వెంకట్రామయ్య గురువారం అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి మృతుడు కొత్త వెంకట్రామయ్య ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేలు ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు జంగిలి శ్రీనివాస్, రాంబాబు, నరేష్ పాల్గొన్నారు.

బీజేపీకి తెలంగాణ మాదిగ దండోరా మద్దతు

వేములపల్లి : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తెలంగాణ మాదిగ దండో మద్దతు తెలుపుతున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమరారపు తిరుమలేశ్‌మాదిగ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రధానమంత్రి ఇచ్చిన మాట మేరకు మద్ద తు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. గత దశాబ్దకా లంగా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణమాదిగ ఎస్సీ వర్గీకరణకై పోరాటం చేస్తున్నారన్నా రు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ టౌన్, హనుమాన్‌పేట ఫీడర్ల పరిధిలో 33 కేవీ, 11కేవీ లింక్ లైన్ పనుల్లో భాగంగా పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ కోడిరెక్క రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని గాయత్రినగర్, హనుమాన్‌పేట, నాగార్జుననగర్, రెడ్డికాలనీ, ముత్తిరెడ్డికుంట, అశోక్‌నగర్ లోని కొంత ఏరియాకు అదే విధింగా ఇండస్ట్రియల్ ఏరియా పరిధిలోని ఎఫ్‌సీఐ, ప్రకాశ్‌నగర్, బాబూజీనగర్ ప్రాంతాలకు ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

చింతపల్లి : గ్రామాల్లో హిందూ ముస్లింల ఐక్యతకు రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో రంజాన్ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంతో పాటు వింజమూరు, కుర్మేడు, నసర్లపల్లి, వెంకటంపేట, మాల్ వెంకటేశ్వరనగర్‌లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. ఈద్గాల వద్దకు వివిధ పార్టీల నాయకులు చేరుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నట్వ గిరిధర్, ఎల్లంకి అశోక్, ఎల్లంకి చంద్రశేఖర్, ఎర్ర వెంకటయ్య, వందనపు, ఆంజనేయులు, ఆకుల వెంకటయ్య, రమేశ్, రంజాన్, కాలెద్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : రంజాన్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని ఖబరస్తాన్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నమాజ్‌కు వచ్చిన ముస్లింలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

నాగార్జునసాగర్ : రంజాన్ పండుగను పురస్కరించుకొని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పైలాన్‌కాలనీలోని మసీద్ వద్దకు వెళ్లి ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీపీసీసీ కార్యదర్శి కర్నాటి లింగారెడ్డి, రాజాప్రసాద్, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు రామకృష్ణ, రమేశ్‌జీ, ఎస్ఐ సంపత్‌గౌడ్ పాల్గొన్నారు.

హాలియా : ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ వేడుకలను గురువారం అనుముల మండలంతో పాటు, హాలియా మున్సిపాలిటీలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపేట, అలీనగర్, హజారిగూడెం, నాయుడుపాలెం, చల్మారెడ్డిగూడెం, మదారిగూడెం, పేరూర్ గ్రామాల ముస్లిం సోదరులు ఈద్గా వద్దకు వెళ్లి నమాజ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యడవెల్లి నరేందర్‌రెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ అక్బర్‌ఖాన్, ముస్లిం మైనార్టీ బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆంజాద్ ఖాన్ పాల్గొన్నారు.



దేవరకొండ : ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



మిర్యాలగూడ అర్బన్ : ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

త్రిపురారం : రంజాన్ పండుగ పర్వదినాన్ని ముస్లింలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని రాగడప, నీలాయిగూడెం, త్రిపురారం, పెద్దదేవులపల్లి, సత్యనారాయణపురం గ్రామాల్లోని మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

పెద్దవూర : రంజాన్ పర్వదినాన్ని గురువారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా మండల కేంద్రంతో పాటు ఊట్లపల్లి, చింతపల్లి, శిర్సనగండ్ల, పోతునూరు, పులిచర్ల గ్రామాలలో ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇమాం ఖదీర్, ఎండీ.హైమద్‌అలీ, ఎండీ.హాజీ, మహ్మద్‌అలీ, ఇస్మాయిల్, మొబిన్, జానీమియా పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండల కేంద్రంలోని ఈద్గా వద్ద గురువారం ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇమాం ఎస్‌కే సుభాన్, మండల కో-ఆప్షన్ సభ్యుడు రహీం, షేక్ సుభాని, షరీఫ్, సైదులు, కమల్, అక్రం, ఆదదం, హైమద్, యాసీన్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : రంజాన్ సందర్భంగా మండలంలో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



హాలియా : ఇబ్రహీంపేటలో నమాజ్ చేస్తున్న ముస్లింలు

ఈసందర్భంగా దర్గాలో ప్రత్యే ప్రార్థనలు చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లీం సోదరులకు ఇతర మతాల మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రార్థలను చేశారు.

దేవరకొండ : రంజాన్ పర్వదిన వేడుకలను గురువారం దేవరకొండలో ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముస్లింలకు ఈద్గా వద్ద రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఫ్తీ జావిద్ హుస్సేన్, ఈద్గా కమిటీ అధ్యక్షులు అజీం, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, పల్లా నర్సింహారెడ్డి, ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, సిరాజ్ ఖాన్, జాల నర్సింహారెడ్డి, ఎండీ యూనూస్, వడ్త్య దేవేందర్, శిరందాసు కృష్ణయ్య, ముక్కమళ్ల వెంకటయ్యగౌడ్, హరికృష్ణ పాల్గొన్నారు.

డిండి : మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్నా, రహీం, రశీదు, ఖాదర్, ఖలీం, ఖయ్యూం, ఉమర్, మూసా, జహంగీర్, నిరంజన్, బాబా షర్ఫొద్దిన్, అన్వన్, నజీర్, చాంద్‌పాషా, మోసీన్, హఫీజ్, అయ్యూబ్, మైబెల్లి పాల్గొన్నారు.



మిర్యాలగూడ అర్బన్ : రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి

కొండమల్లేపల్లి : రంజాన్ పర్వదినాన్ని గురువారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఈద్గాల వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నజీర్ మౌలానా, సలాం, ముజీబ్, కైసర్‌ఖాన్, నురుద్దీన్, అల్లా బకాష్, కబీర్‌ఖాన్, నిరంజన్, డాక్టర్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండ : ముస్లిం మత పెద్దలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే బాలునాయక్



మిర్యాలగూడ అర్బన్ : ముస్లిలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



నాగార్జునసాగర్ : మసీదు వద్ద ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



కొండమల్లేపల్లిలో..



డిండి : ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



నిడమనూరులో..



చింతపల్లి : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



చింతపల్లిలో..



త్రిపురారంలో..



తిరుమలగిరిలో..



పెద్దవూరలో..

శ్రీనివాస్‌రెడ్డి సేవలు ఎనలేనివి

మిర్యాలగూడ టౌన్ : కాంగ్రెస్ పార్టీకి దండ శ్రీనివాస్‌రెడ్డి చేసిన సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో దండ శ్రీనివాస్‌రెడ్డి 18వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వర్ధంతిలో సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నేత ధీరావత్ స్కైల్‌లాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, అమృతారెడ్డి, కరుణ, లయన్స్‌క్లబ్ నిర్వహకులు శ్రీనివాస్, కోల సైదులు, బీఎం నాయుడు పాల్గొన్నారు.

సామాజిక సేవలో రోటరీ క్లబ్ ముందుండాలి

మిర్యాలగూడ టౌన్ : సామాజిక సేవలో రోటరీ క్లబ్ ముందుండాలని రోటరీక్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ శంకర్‌రెడ్డి అన్నారు. గురువారం రోటరీ క్లబ్ సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రోటరీ క్లబ్ 46ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మరింత సేవ కార్యక్రమాలను చేపట్టి ముందుస్థాయిలో నిలవాలని కోరారు. అదే విధంగా మిర్యాలగూడ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఐదుగురు బాలికలకు సైకిళ్లను పంపిణీ చేశారు. అలాగే స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని సాయి సింధుకు పట్టణానికి చెందిన అల్లాని వెంకటేశ్వర్లు -శ్రీదేవి దంపతులు రూ.8వేల విలువైన సైకిల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ శంకర్, మిర్యాలగూడ రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రమణ్యం, రేపాల అంతయ్య, సభ్యులు గౌరు దయాకర్, హరినాథ్, ఉమాశేఖర్, రామారావు, మాధవరావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి పరామర్శ

హాలియా : అనుముల మండలంలోని వీర్లగడ్డతండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆంగోతు హర్జానాయక్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హర్జానాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు యాదవ్, నాయకులు మనాది పురుషోత్తం యాదవ్, పసుల ప్రసాద్ యాదవ్, బీమా నాయక్, మనాది సైదులు యాదవ్ ఉన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

కొండమల్లేపల్లి : పాదాచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, జాలె నర్సింహారెడ్డి, ఎంఏ.సిరాజ్‌ఖాన్, పస్నూరి యుగేందర్ రెడ్డి, గంధం సురేష్, ఎంఏ.కైసర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

త్రిపురారం : మహిళలు స్వయం ఉపాధి మార్గాలపై దృష్టి సారిస్తూ ఆర్థికాభివృద్ధి సాధించాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలోని శ్రీ సిద్ధి వినాయక కోలాట భజన మండలి వారి ఆహ్వానం మేరకు గ్రామంలో పర్యటించి గ్రామంలో పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాట బృందానికి రూ. 10 వేల ఆర్థికసాయం చేశారు. అనంతరం మహిళలు బుసిరెడ్డి పాండురంగా రెడ్డికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దిలీప్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, కోప్పుల సోమయ్య పాల్గొన్నారు.



త్రిపురారం : ఆర్థికసాయం అందజేస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి



హాలియా : జెండా ఎగురవేస్తున్న నాగిరెడ్డి

హాలియా : పార్లమెంట్‌లో రైతాంగానికి మద్దతు ధర చట్టం చేయడంలో విఫలమైన బీజేపీని లోక్‌సభ ఎన్నికల్లో ఓడించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కున్‌రెడ్డి నాగిరెడ్డి, సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆలిండియా కిసాన్ సభ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలో దొడ్డి కొమరయ్య భవన్‌లో వారు జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు కారంపూడి ధనమ్మ, నాయకులు పాదిల వెంకన్న, రాంరెడ్డి, కున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

వేములపల్లి : రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని రైతు సంఘం నాయకుడు పాల్వాయి రాంరెడ్డి అన్నారు. గురువారం ఆలిండియా కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో సంఘం ఆ సంఘం జెండాను ఎగురవేసి మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ అందించి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు రొండి శ్రీనివాస్, కోడిరెక్క వెంకన్న, పాదూరి గోవర్ధని, సైదులు, నారాయణ, భిక్షం, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు కుటుంబానికి పరామర్శ

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న కారింగుల సైదులు (52) బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ అయి గురువారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతి విషయాన్ని తెలుసుకున్న జిల్లా హోంగార్డుల ఇన్‌చార్జ్ ఆర్ఐ నరేశ్, వన్‌టౌన్ సీఐ సుధాకర్‌లు మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం తరుపున అంత్యక్రియల ఖర్చులకు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఆయన మృతి పైపలువురు సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో ఎస్ శ్రీనునాయక్, శేఖర్, హెడ్ కానిస్టేబుల్ రాధకృష్ణ, హోంగార్డులు కోడిరెక్క కిరణ్, రషీద్, రామ్‌కుమార్, శ్రీను, కొండల్, లింగయ్య, సాయిరెడ్డి, గోపి, వెంకన్న, రాంజీ, స్వర్ణలత తదితరులున్నారు



హోంగార్డు మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న సీఐ, హోంగార్డులు

సామాజిక దార్శనికుడు జ్యోతిబా ఫూలే



నాగార్జునసాగర్ మహాత్మా జ్యోతిబా ఫూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



దేవరకొండ : ఫూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా ఫూలే గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు, అధికారులు ఫూలే విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్



మిర్యాలగూడ టౌన్ : మహాత్మాజ్యోతిబా ఫూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



పెద్దవూర : ఫూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి, తదితరులు



త్రిపురారంలో..



మిర్యాలగూడ టౌన్ : నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



హాలియా : నివాళులర్పిస్తున్న పీఆర్‌టీయూ నేతలు



దేవరకొండ : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



దేవరకొండ : బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో..



హాలియా : నివాళులర్పిస్తున్న డీఎస్పీ నాయకులు



దేవరకొండ : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..



మిర్యాలగూడ టౌన్ : నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్, తదితరులు